బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మాజీ సర్పంచులు

అసెంబ్లీలో మాజీల సమస్యలు లేవనెత్తండి

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మాజీ సర్పంచుల విన్నపం

సిరిసిల్ల రూరల్/ముస్తాబాద్, జూలై 29: అసెంబ్లీ సమావేశాల్లో మాజీ సర్పంచుల సమస్యలు లేవనేత్తి, పరిష్కారమార్గం చూపాలని సిరిసిల్ల నియోజవర్గంలోని మాజీ సర్పంచులు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను కోరారు. సోమవారం వారు హైదరాబాద్‌లో మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచుల సమస్యలను రామన్న ఓపికతో విన్నారు. సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీలో మాట్లాడుతామని.. పెండింగ్ బిల్లులు, ఇతర సమస్యలు పరిష్కారమయ్యే వరకు వెంట ఉంటామని భరోసా నిచ్చారు. అనంతరం కేటీఆర్‌కు వినతి పత్రం అందజేశారు. ఇక్కడ మాజీ సర్పంచులు మాట్ల మధు, వల్లకొండ వేణుగోపాల్ రావు, గనప శివజ్యోతి, సుమతి, పలు గ్రామాల మాజీ సర్పంచులు ఉన్నారు.

భద్రతా చర్యలు పాటించండి

- వేములవాడ ఏఎస్పీ శేషాద్రినీరెడ్డి

వేములవాడ రూరల్: ఏఎస్పీ శేషాద్రినీరెడ్డికి పూలమొక్క అందజేస్తున్న డీఎం శ్రీనివాస్

వేములవాడ, జూలై29: వ్యాపార, వాణిజ్య సంస్థల్లో భద్రతాచర్యల్లో భాగంగా ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని వేములవాడ ఏఎస్పీ శేషాద్రినీరెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ, పబ్లిక్ సేఫ్టీ ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్ట్-2013 ప్రకారం మున్సిపల్ పరిధిలో వంద మంది కన్నా ఎక్కువ జనసంచారం ఉండే వ్యాపార, వాణిజ్య సంస్థలు, విద్యాసంస్థలు తదితర భవనాల వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీసీ కెమెరాల డేటా 30రోజుల వరకు భద్రపరిచే విధంగా పరికరాలు అమర్చుకోవాలని సూచించారు. ఆరు నెలలకోసారి ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులు తనిఖీలు చేస్తారని, ఆ సమయంలో సీసీ కెమెరాలు లేకున్నా.. అవి పని చేయకున్నా సంబంధిత యజమానికి ₹15వేల జరిమానాతో పాటు అవసరమైతే సముదాయాల లైసెన్స్‌ల రద్దుకు సిఫార్సు చేస్తామన్నారు.

వేములవాడ రూరల్, జూలై 29: వేములవాడ ఏఎస్పీ శేషాద్రినీరెడ్డిని వేములవాడ ఆర్టీసీ డిపో మేనేజర్ బోనాల శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ, డిపో మేనేజర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టడంతో ఏఎస్పీతోపాటు వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్‌ను మర్యాద పూర్వకంగా కలిశామన్నారు. డిపో వివరాలతోపాటు తదితర అంశాలపై వివరించామన్నారు. ఆయన వెంట పీఆర్‌వో శ్రీనివాస్ ఉన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

వేములవాడ, జూలై 29: విద్యుత్ మరమ్మతుల కారణంతో మంగళవారం పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని సెస్ ఏఈ సిద్ధార్థ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహాలక్ష్మి వీధి, మొదటి బైపాస్ రోడ్డు, ఉప్పుగడ్డ వీధి, సుభాష్‌నగర్, తిప్పాపూర్ ఏరియాలో ఉదయం 10నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు సరఫరా నిలిపివేస్తామని, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

నంబర్ ప్లేట్ లేకుంటే చర్యలు

రుద్రంగి, జూలై 29: వాహనాలకు నంబర్ ప్లేట్ లేకుంటే చర్యలు తీసుకుంటామని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలో ఎస్ఐ అశోక్‌తో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మద్యం తాగి వాహనాలు నడిపినా, అతివేగంతో నడిపినా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★ Nagarapu Devender, S/o. Chinna Mallaiah, my spouse Name is Nagarapu Bagya Laxmi, H.No. 4-5-1/1, Gambhiraopet, Rajanna Sircilla Dist, my spouse Name is changed as Nagarapu Bhagya.
NTK-325513

CHANGE OF NAME

★ I NALUMAS SHRIMATHI (Old Name) R/O. 6-44,MEDIPALLI, JAGITYAL. Hence changed my name as KOTAGIRI NISHITHA W/O. KOTAGIRI NAGESH (New Name)
NTK-326207

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ఘనంగా సినారె జయంతి

- జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీతకు పూలమాల వేసి నివాళులర్పించిన కవులు, కళాకారులు

సిరిసిల్ల టౌన్: సినారె చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సిరిసిల్ల టౌన్, జూలై 29: జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో సోమవారం జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత డాక్టర్ సింగిరెడ్డి నారాయణరెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సినారె చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, తంగళ్లపల్లి మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ, సింగిల్‌విండో చైర్మన్ బండ నర్సయ్య, నేతలు న్యాలకొండ రాఘవరెడ్డి, వెంగళ శ్రీనివాస్, చంద్రయ్యగౌడ్, పోరండ్ల రమేశ్, సిరిగిరి మురళి పాల్గొన్నారు.

జిల్లా రచయిత సంఘం ఆధ్వర్యంలో..

జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో స్థానిక గాంధీచౌక్‌లో సినారె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాహితీరంగంలో సినారె అందించిన సేవలు ఎందరినో అలరించాయని కొనియాడారు. ఇక్కడ జిల్లా రచయితల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు ఉన్నారు.

నృత్య కళానికేతన్‌లో..

వేములవాడ పట్టణంలోని నృత్య కళానికేతన్‌లో జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత డాక్టర్ సింగిరెడ్డి నారాయణరెడ్డి జయంతి వేడుకలను నిర్వహించారు. కళాకారులందరూ సినారె చిత్రపటానికి పుష్పాంజలితో ఘన నివాళులర్పించారు. హన్మాజీపేట ముద్దబిడ్డ, పద్మభూషణ్ సినారె జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సంస్థ అధ్యక్షుడు ఎల్ల పోశెట్టి కోరారు. ఇక్కడ సమైక్య గౌరవాధ్యక్షుడు బొడ్డు రాములు, జిల్లా అధ్యక్షుడు సావనపల్లి శ్రీనివాస్, కార్యదర్శి వారాల దేవయ్య, సీనియర్ న్యాయవాది నేరెళ్ల తిరుమల్‌గౌడ్, బొజ్జ కనకయ్య, తదితరులు ఉన్నారు.

ఘనంగా కవి సమ్మేళనం

వేములవాడ టౌన్, జూలై 29: పట్టణంలోని డాక్టర్ నర్సన్ దవాఖాన ఆధ్వర్యంలో సోమవారం కవి సమ్మేళనం నిర్వహించారు. వివిధ గ్రామాల కవులు, రచయితలు సమ్మేళనంలో పాల్గొని తమ కవితలు, ప్రసంగాలను వినిపించారు. అనంతరం కవులు, రచయితలను సత్కరించారు. ఇక్కడ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రామరాజు, వీరగోని ఆంజనేయులు, దశరథం, బూర దేవానందం, గుండెల్లి వంశీకృష్ణ, రాజేందర్, ఆడెపు నారాయణ, రాజిరెడ్డి, మారుపాక కృష్ణ, తదితరులు ఉన్నారు.

వేములవాడ టౌన్: కవులు, రచయితలను సత్కరిస్తున్న డాక్టర్ నర్సన్, నృత్య కళానికేతన్ సంస్థ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న కళాకారులు

₹155కోట్లు విడుదల చేయండి

- మాజీ ఎమ్మెల్యే రమేశ్‌బాబు

వేములవాడ రూరల్, జూలై 29: వేములవాడ నియోజకవర్గ అభివృద్ధి కోసం మంజూరైన ₹155కోట్ల నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సాంకేతిక, పరిపాలన అనుమతులు పొంది, కొన్నింటికి టెండర్లు కూడా పూర్తయిన రోడ్లు, బ్రిడ్జిలు, పట్టణ రోడ్డు వెడల్పు నష్టపరిహారం, పట్టణంలో 1,200 కుటుంబాలకు ఇండ్ల నిర్మాణం అనుమతులకు ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు విడుదల చేయాలన్నారు. సంకెపల్లిలో 45ఇండ్లకు పరిహారం చెల్లించాలన్నారు. కథలాపూర్, మేడిపల్లి, చందుర్తి, కోనరావుపేట మండలాల్లో పలు అభివృద్ధి పనులకు కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలన్నారు. 400 కుటుంబాలకు ఇండ్ల నిర్మాణానికి ₹3లక్షలు కేటాయించామని, వెంటనే నిధులు ఇవ్వాలని కోరారు.

ముగిసిన ఉజ్జయినీ మహంకాళి బోనాల జాతర

వేములవాడ టౌన్, జూలై 29: ఆషాఢం సందర్భంగా పట్టణంలోని మూడు రోజుల పాటు నిర్వహించిన శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి బోనాల జాతర ఉత్సవాలు సోమవారం అమ్మవారికి ప్రత్యేక పూజలతో ముగిశాయి. సోమవారం ఉదయం మహంకాళి అమ్మవారికి పుష్పాభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారికి మంగళహారతి సమర్పించడంతో జాతర ఉత్సవాలు ముగిశాయి. విజయవాడకు చెందిన ప్రభ బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అమ్మవారిని వేములవాడ ఏఎస్పీ శేషాద్రినీరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన మహంకాళి అమ్మవారి ఆలయ చైర్మన్ మహంకాళి శ్రీనివాస్‌ను పట్టణ ప్రజలు అభినందించారు.

అమ్మవారికి ఘనంగా పుష్పాభిషేకం

నేడు రెండో విడుత రుణమాఫీ

కలెక్టరేట్, జూలై 29: రుణమాఫీ రెండో విడుత నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 30న ఉదయం 11గంటలకు విడుదల చేయనుందని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ హాల్‌లో ప్రజాప్రతినిధులు, రైతులు, అధికారుల సమక్షంలో రెండోవిడుత (₹1.50లక్షలు) రుణమాఫీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు చెప్పారు.

ఫోన్ల రికవరీలో జిల్లా టాప్

- సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తిస్తున్న పోలీసులు
- ఇప్పటి వరకు 1,019 మందికి అప్పగింత

సెల్‌ఫోన్లు అందుకున్న బాధితులతో ఎస్పీ అఖిల్‌మహాజన్

రాజన్న సిరిసిల్ల, జూలై29 (నమస్తే తెలంగాణ): ఇకనుంచి సెల్‌ఫోన్ పోయిందన్న టెన్షన్ పడేదిలేదు. సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేస్తే చాలు.. పోలీసులు గుర్తించి అప్పగిస్తారు. సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న వారు.. లేదా దొంగిలించబడిన వారి మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో రాష్ట్రంలోనే జిల్లా అగ్రస్థానంలో నిలిచింది. 20ఏప్రిల్ 2023నుంచి జూలై 29వరకు జిల్లాలో 1,200 మంది బాధితులు సెల్‌ఫోన్లు పొగొట్టుకోగా, సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా 1,019మంది ఫోన్లు రికవరీ చేశారు. వీటి విలువ దాదాపు ₹కోటికి పైగానే ఉంటుంది. ఫోన్ల రికవరీలో హైదరాబాద్ కమిషనరేట్ కాకుండా 84శాతంతో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో జిల్లా నిలిచింది.

పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి: ఎస్పీ

ఎవరిదైనా ఫోన్ పోతే వెంటనే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎవరిదైనా ఫోన్ దొంగతనం జరిగినా.. లేదా ఎక్కడైనా పడిపోయినా వెంటనే పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయాలన్నారు. లేదా సమీపంలోని మీ సేవ కార్యాలయంలో వెబ్‌సైట్ (WWW.CEIR.GOV.IN) లాగిన్ అయి అడిగిన వివరాలన్నీ పూర్తి చేస్తే తప్పకుండా ఫోన్ దొరుకుతుందని చెప్పారు. ఇప్పటి వరకు 1,019 ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్టు తెలిపారు.

ప్రమాదవశాత్తూ బావిలో పడి రైతు మృతి

వేములవాడ రూరల్, జూలై29: మర్రిపల్లి గ్రామానికి చెందిన తుపాకుల పరశురాములు(50) ప్రమాదవశాత్తూ బావిలో పడి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పరశురాములు తన పొలానికి సమీపంలో ఉన్న దేవయ్య అనే రైతు బావిలో విద్యుత్ మోటరు తీసేందుకు వెళ్లాడు. అక్కడ ప్రమాదవశాత్తూ బావిలో పడిపోగా, తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు, ఫైర్ సిబ్బంది గ్రామస్తుల సాయంతో దాదాపు రెండు గంటలపాటు యత్నించి మృతదేహాన్ని బయటకు తీశారు. ఘటనా స్థలాన్ని వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మారుతి పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు వారు తెలిపారు.

నేడు కంటి పరీక్షలు

రుద్రంగి, జూలై29: మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం రేకుర్తి కంటి దవాఖాన సహకారంతో ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్నామని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గొడికార్ హిరోజి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జీపీ కార్యాలయ ఆవరణలో ఉదయం 9గంటలకు రేకుర్తి కంటి దవాఖాన వైద్యాధికారి మడేకర్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించనున్నట్టు చెప్పారు.

సమస్యలు పరిష్కరించాలి

వేములవాడ రూరల్, జూలై29: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ప్రధాన కార్యదర్శి కడారి రాములు, జిల్లా పంచాయతీ కన్వీనర్ దుండ్రపల్లి రవీందర్ డిమాండ్ చేశారు. చీర్లవంచ కాలనీలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్మికుల 51 జీవోను రద్దు చేసి.. 60 జీవో ప్రకారంగా వేతనాలు ఇవ్వాలన్నారు. పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని కోరారు. ఇక్కడ జీపీ కార్మికులు ఈసారి దేవయ్య, గున్నయ్య, రాజనర్సు, రమేశ్, ఎల్లయ్య, తదితరులు ఉన్నారు.

తహసీల్ ఎదుట నిరసన

ఎల్లారెడ్డిపేట జూలై29: తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్ డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి ఎమ్మార్వీలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వంట కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జూలై 31న చలో హైదరాబాద్ కార్యక్రమం ఉన్నట్టు చెప్పారు. మేనిఫెస్టో ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం రూ.10వేల వేతనం చెల్లించాని కోరారు. ప్రభుత్వమే కోడిగుడ్లు సరఫరా చేయాలని కోరారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

చందుర్తి, జూలై 29: మండల కేంద్రంలోని ఎస్సీ సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు సోమవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య బృందం సభ్యులు విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. విద్యార్థులు తాగేందుకు కాచి చల్లార్చిన నీటి, వేడి ఆహారాన్ని ఇవ్వాలని హాస్టల్ వెల్ఫేర్ అధికారులకు సూచించారు. ఇక్కడ ఏఎన్ఎం రమ, ఆశ కార్యకర్తలు లత, రేణుక, వార్డెన్ రవీంద్రస్వామి, తదితరులు ఉన్నారు.

రుద్రంగి, జూలై 29: మండల కేంద్రంలోని ఎస్సీ సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు సోమవారం ప్రాథమిక కేంద్ర వైద్య సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యాధికారి అర్చన మాట్లాడుతూ, పోషక విలువలు కలిగిన ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందన్నారు. చిన్నారులకు సరైన సమయంలో ఆహారాన్ని అందించాలని వసతిగృహ అధికారి రవీంద్రస్వామికి సూచించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరం ఉన్నవారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇక్కడ వైద్య సిబ్బంది, వసతిగృహ సిబ్బంది ఉన్నారు.

చిట్టి వాగుపై బ్రిడ్జి నిర్మించేదెన్నడు?

పదిరలో కామారెడ్డి- కరీంనగర్ ప్రధాన రహదారిలో ధ్వంసమైన కాజ్వే

ఎల్లారెడ్డిపేట మండలం పదిర చిట్టివాగుపై నుంచి కామారెడ్డి-కరీంనగర్ ప్రధాన రహదారికి రోజుకు రాకపోకలు సాగుతుంటాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ కరీంనగర్ ఎంపీగా ఉన్న సమయంలో బీటీ రోడ్డు మంజూరు చేయించారు. నిర్మాణమైన కొన్ని రోజులకు వర్షం పడి వాగు ఉధృతంగా ప్రవహించడంతో రోడ్డు ధ్వంసమైంది. అనంతరం 2014 తర్వాత కాజ్వే నిర్మాణం చేపట్టినప్పటికీ మళ్లీ అదే పరిస్థితి ఏర్పడింది. 2018, 2023లో సదరు కాజ్వే మరమ్మతులు చేపట్టినప్పటికీ మళ్లీ పరిస్థితి మొదటికి వచ్చింది. దీంతో ప్రతిసారి ఇదే పరిస్థితి ఎదురవుతున్న దృష్ట్యా తమ రాకపోకలకు ఇబ్బంది కలుగకుండా మినీ బ్రిడ్జిని మంజూరు చేసి శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

– ఎల్లారెడ్డిపేట, జూలై 29

మనోహర్‌రెడ్డి పరామర్శ

వేములవాడ రూరల్, జూలై 29: అనుపురంలో చిట్ల సరోజన మృతిచెందగా, బాధిత కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ రవి, చిట్ల సతీశ్, బీనాయకులు సందీప్‌రెడ్డి, రవీందర్, శ్రీనివాస్, చాంద్‌పాషా ఉన్నారు.

షాపుల నిర్వహణకు వేలం

ఇల్లంతకుంట, జూలై 29: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ దుకాణాసముదాయాలు, వాటర్‌ప్లాంట్, కూరగాయల అంగడికి ఆగస్టు 5న వేలం నిర్వహిస్తామని పంచాయతీ కార్యాదర్శి వరుణ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల వ్యాపారులు వేలంలో పాల్గొనాలన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

సిరిసిల్ల రూరల్, జూలై 29: మున్సిపల్ పరిధిలోని పెద్దూరులో బొమ్మల బాప్సాని, సల్ల సతీశ్‌కు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారాయణ సోమవారం పంపిణీ చేశారు. ఇక్కడ సింగిల్‌విండో చైర్మన్ జీల కిషన్ యాదవ్, వైస్ చైర్మన్ బెజ్జారపు నారాయణగౌడ్, అనిల్ ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట, జూలై 29: బాకుర్‌పల్లిలో ముగ్గురు లబ్ధిదారులకు రూ.39,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీఆర్ఎస్ ఎస్టీ సెల్ నాయకుడు అజ్మీరా రాజు నాయక్ సోమవారం పంపిణీ చేశారు. ఇక్కడ రాజునాయక్, మోహన్‌నాయక్, చందునాయక్, ప్రకాశ్‌నాయక్, భాస్కర్ నాయక్, తదితరులు ఉన్నారు.

కళాకారులకు గౌరవ వేతనం ఇవ్వాలి

వేములవాడలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేస్తున్న కళాకారులు

వేములవాడ, జూలై 29: తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కళాకారులకు ఇంటిస్థలం, గౌరవ వేతనం ఇవ్వాలని కళాకారుల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో సోమవారం వారు పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాకారుల జేఏసీ కమిటీ చైర్మన్ యెళ్ల పోచెట్టి మాట్లాడుతూ, ఉద్యమకారుడికి 250గజాల స్థలంతో పాటు గౌరవ పెన్షన్ రూ.25వేలు ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిందని, ఈ హామీలపై సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సమావేశాల్లో స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. కార్యక్రమంలో సమాఖ్య గౌరవాధ్యక్షుడు బొడ్డు రాములు, జిల్లా అధ్యక్షుడు సావనపల్లి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి వారాల దేవయ్య, సేవా సంస్థ అధ్యక్షుడు మానువాడ లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి వెంపటి సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్ ఎదుట నేతన్నల ధర్నా

రాజన్న సిరిసిల్ల, జూలై 29 (నమస్తే తెలంగాణ): వస్త్ర పరిశ్రమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేతన్నలు చేపట్టిన రిలే దీక్షలు సోమవారంతో ఎనిమిదో రోజుకు చేరాయి. దీక్షలకు మరమగ్గాల యజమానులు, ఆసాములు సంపూర్ణ మద్దతు తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ వద్ద భారీ ధర్నాకు జేఏసీ పిలుపునిచ్చింది. వస్త్ర పరిశ్రమలోని సమస్యలను మాజీ మంత్రి కేటీఆర్ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని జేఏసీ నేతలు కోరారు. దీక్షలో గడ్డం ప్రభాకర్, ఆడెపు వివేక్, గాజుల సాయికృష్ణ, వేముల ప్రవీణ్, వెంకటసాయి, భరత్, ఆడెపు భాస్కర్, ఏనుగుల ఎల్లయ్య, రమేశ్, రమణ పాల్గొన్నారు.

నేడు సివిల్ రైట్స్ డే

చందుర్తి, జూలై 29: బండపల్లి గ్రామంలో మంగళవారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించనున్నట్టు తహసీల్దార్ సీహెచ్ శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉదయం 11గంటలకు నిర్వహించే కార్యక్రమానికి గ్రామస్తులందరూ హాజరు కావాలని సూచించారు.

సీసీ రోడ్డుపై తొలగిన మట్టి

వీర్నపల్లి, జూలై 29: గర్జనపల్లిలో ఎల్లారెడ్డిపేట-మరిమడ్ల ప్రధాన రహదారిపై ఇటీవల సీసీ రోడ్డు నిర్మించి, పక్కన మట్టిపోయడం మరిచారు. దీంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని.. ఈ నెల 23న 'సీసీ రోడ్డు వేశారు.. మట్టి మరిచారు' అనే శీర్షికన నమస్తే తెలంగాణలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. రోడ్డుపై నీటి నిల్వల కోసం ఏర్పాటు చేసిన మట్టి కట్టలను తొలగించారు. సీసీ రోడ్డుకు ఇరువైపులా మట్టిని పోశారు.

మట్టిని తొలగించిన తర్వాత సీసీ రోడ్డు

₹2లక్షల ఎల్‌వోసీ అందజేత

ఇల్లంతకుంట, జూలై 29: తాళ్లపల్లి గ్రామానికి చెందిన జుట్టు హారిక అనారోగ్యం బాధపడుతుండగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ₹2లక్షల ఎల్‌వోసీ మంజూరు చేయించారు. ఈ క్రమంలో మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య సోమవారం బాధిత కుటుంబానికి ఎల్‌వోసీ పత్రాన్ని అందజేశారు. ఇక్కడ మాజీ సర్పంచులు పల్లె రాజశేఖర్‌రెడ్డి, గుమ్ముటాల నరసింహారెడ్డి, నాయకులు ఎలుక రామస్వామి, మహేందర్‌రెడ్డి, ఆదిరెడ్డి, తిరుపతిగౌడ్, తిరుపతిరెడ్డి, రమేశ్, చంద్రయ్య, మహేందర్‌రెడ్డి, రాజయ్య, మల్లారెడ్డి, సురేశ్, తదితరులు ఉన్నారు.

గంజాయి కేసులో ఇద్దరు రిమాండ్

ఇల్లంతకుంట, జూలై 29: గంజాయి కేసులో ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు సీఐ మొగిలి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. వంతడుపుల శివారులోని బతుకమ్మ తెప్పె వద్ద గంజాయి విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు తనిఖీలు చేయగా, పొత్తూరుకు చెందిన గుంటి శివకుమార్, గన్నేరువరం మండల కేంద్రానికి చెందిన బుర్ర ప్రణయ్‌ను పట్టుకున్నట్టు చెప్పారు. 105 గ్రాముల గంజాయి, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని, వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు సీఐ తెలిపారు.

ఘనంగా బోనాలు

ముస్తాబాద్, జూలై 29: మండల కేంద్రంలో కేసీఆర్‌నగర్ వాసులు సోమవారం మైసమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. డప్పుచప్పుళ్ల మధ్య ఊరేగింపుగా ఆలయానికి వెళ్లి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

నూతన నియామకం

సిరిసిల్ల టౌన్, జూలై 29: తెలంగాణ మాదిగ ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సిరిసిల్లకు చెందిన లింగంపల్లి మధుకర్ నియామకమయ్యారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, మాదిగ జేఏసీ వ్యవస్థాపకుడు డాక్టర్ పిడమర్తి రవి ఉత్తర్వులు జారీ చేశారు.

అను